ChimataMusic.com

# తం తన నంతన తాళంలో..

**చిత్రం: కొత్త జీవితాలు (1980)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

తననం తననం తననం తననం తననం త..

ఆ అ ఆ ఆ అ ఆ అ ఆ.. అ అ అ అ

తం తననం తననం తననం తననం తననం..

తం తన నంతన తాళంలో, రసరాగంలో, మృదునాదంలో, నవ జీవన భావన పలికెనులే..

తం తన నంతన తాళంలో, రసరాగంలో, మృదునాదంలో, నవ జీవన భావన పలికెనులే..

నవభావనయే సుమ మోహనమై ఆపై వలపై పిలుపై కళలొలుకగ!!

తం తన నంతన తాళంలో, రసరాగంలో, మృదునాదంలో, నవ జీవన భావన పలికెనులే!!

**చరణం 1:**

తనన తని నననని నననని తనన..

తని నననని నననని తనన..

తని నననని నననని తనన.. తనన తనన తనన

ఉల్లము ఝల్లన అల్లరి తెమ్మెర వీచెనులే, మది దోచెనులే..
మరుమల్లెలు సైగలు చేసెనులే!!

ఆ అ ఆ అ ఆ ఆ..

ఉల్లము ఝల్లన అల్లరి తెమ్మెర వీచెనులే, మది దోచెనులే..
మరుమల్లెలు సైగలు చేసెనులే..

కన్నియ ఊహలు వెన్నెలలై కదలే కదలే విరి ఊయలలై..
పున్నమి వేసిన ముగ్గులలో, కన్నులు దాచిన సిగ్గులలో..
తేనలకందని తీయని కోరికలే.. చిరు మరులను చిలుకగ!!

తం తన నంతన తాళంలో, రసరాగంలో, మృదునాదంలో, నవ జీవన భావన పలికెనులే!!

## చరణం 2:

ఆ అ ఆ.. ఆ అ ఆ.. ఆ అ ఆ.. ఆ అ ఆ..
పొంచిన మదనుడు పువ్వుల బాణం నాటెనులే, ఎద మీటెనులే..
పులకింతలు హద్దులు దాటెనులే!!

ఆ అ ఆ.. ఆ అ ఆ.. ఆ అ ఆ.. ఆ అ ఆ..
పొంచిన మదనుడు పువ్వుల బాణం నాటెనులే, ఎద మీటెనులే..
పులకింతలు హద్దులు దాటెనులే!!

మ్రోగెను పరువము రాగిణియై.. మురిసే మురిసే చెలి మోహినియై..
వన్నెల తుంటల పందిరిలో, వెన్నెల రాయని కౌగిలిలో..
ఇద్దరి పెదవుల ముద్దుల అల్లికలే, మృదు మధురిమలొలుకగ!!

**తం తన నంతన తాళంలో, రసరాగంలో, మృదునాదంలో, నవ జీవన భావన పలికెనులే..**

**నవభావనయే సుమ మోహనమై ఆపై వలపై పిలుపై కళలొలకగ..**

**తం తన నంతన తాళంలో, రసరాగంలో, మృదునాదంలో, నవ జీవన భావన పలికెనులే!!**

**తం తననం తననం తననం తననం తననం**